230) సాళంగనాట/నాట

ప॥ శరణు శరణు విభీషణవరదా । శరధిబంధన రామ సర్వగుణస్తోమ ॥

చ॥ మారీచసుబాహుమదమర్దన తాటకాహర । క్రూరేంద్రజిత్తులగుండుగండా ।
దారుణకుంభకర్ణదనుజ శిరచ్ఛేదక । వీరప్రతాపరామ విజయాభిరామ ॥

చ॥ వాలినిగ్రహ సుగ్రీవరాజ్యస్థాపక । లాలితవానరబల లంకాపహార ।
పాలితసవనాహల్యాపాపవిమోచక । పౌలస్త్యహరణ రామ బహుదివ్యనామ ॥

చ॥ శంకరచాపభంజక జానకీమనోహర । పంకజాక్ష సాకేతపట్టణాధీశ ।
అంకితబిరుద శ్రీవేంకటాద్రినివాస । ఓంకారరూప రామ వురుసత్యకామ ॥